GHMC hmda Growing Global TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS•ENGINEERS•SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissions, LRS, BRS, Tax Assesments
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణ దరఖాస్తు కొరకు సంప్రదించండి.
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595



# క్రైమ్ THE మిర్రర్®
Voice of Anti Corruption
## తెలంగాణ జిల్లాలు
ఆదివారం 13-04-2025 | పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్




# కుక్కలు.. భౌబోయ్!

**శునకం.. భయానకం ఏడు రోజులు..603 కుక్క కాట్లు**

**సిటీని వణికిస్తున్న వీధి కుక్కలు**

**ఒక్క ఫీవర్ ఆసుపత్రికే రోజుకు పదుల సంఖ్యలో బాధితులు**

**ఉష్ణోగ్రతలు పెరగడంతో కుక్కల్లో 'ఇరిటేషన్'**

పాఠశాలకు సెలవు ఇవ్వడంతో సికింద్రాబాద్ ఏరియాలో కొందరు పిల్లలు బయట ఆడుకుంటున్నారు. అందులో ఎనిమిదో తరగతి చదువుతున్న శివకేశవ్‌పై రెండు వీధి కుక్కలు విరుచుకుపడ్డాయి. కాళ్ల భాగంలో కరవడంతో తీవ్రంగా గాయపడ్డాడు. వెంటనే తల్లిదండ్రులు ఆసుపత్రికి తీసుకుపోవడంతో చికిత్స అనంతరం కోలుకున్నాడు..

2లో

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** నగరంలో వీధి కుక్కలు దడపుట్టిస్తున్నాయి.. రోజురోజుకు కుక్కకాటు బాధితులు పెరిగిపోతుండటం ఆందోళన కలిగిస్తున్నది. చిన్నా..పెద్దా తేడాలేకుండా.. దాడి చేస్తున్నాయి. గతేడాది ఏప్రిల్, మే, జూన్ ప్రారంభ సమయానికి 2,700 మంది బాధితులు కుక్కకాటుతో ఫీవర్ ఆసుపత్రిలో చికిత్స పొందగా, వారం రోజులుగా ఫీవర్ ఆసుపత్రికి కుక్కకాటుకు గురై సుమారు 600 మంది చికిత్స కోసం రావడం ఆందోళన కలిగించే అంశం. కాగా, గ్రేటర్‌లో 2023లో రేబిస్ వ్యాధి సోకి 13 మంది మరణించగా, 2024లో 24 మంది చనిపోయారు.

**ఉష్ణోగ్రతలు పెరగడంతో..**

ఎండాకాలంలో ఉష్ణోగ్రతలు పెరగడం వల్ల కుక్కల్లో విపరీతమైన ఇరిటేషన్ వచ్చి, దూప ఎక్కువై స్వైరవిహారం చేస్తాయని వైద్యులు తెలిపారు. ఈ క్రమంలో ఆగ్రహంతో ఎవరూ కనిపించినా.. వారి మీద దాడి చేసేందుకు ప్రయత్నిస్తాయని చెప్పారు. ఇరిటేషన్ కారణంగా కుక్కల్లో కరిచే గుణం పెరుగుతుందన్నారు.



# దొంగ బాబా గుట్టు రట్టు

- మీ కుటుంబానికి దోషమని
- మహిళను నమ్మించి మోసం
- నగదు, బంగారు ఆభరణాలు కాజేసిన దుండగుడు
- అరెస్టు చేసి రిమాండ్‌కు తరలింపు

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** మీ కుటుంబానికి పట్టిన దోషం పోగొడుతానని ఓ మహిళను మోసం చేసిన దొంగ బాబాను కాచిగూడ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు. శనివారం కాచిగూడ పీఎస్ లో

మిగతా 2లో

# మాటలతో మభ్యపెట్టి చీరల దొంగతనం

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** కొనుగోలుదారుల మంటూ దుకాణంలోకి వచ్చి విక్రేతలు, సేల్స్ మెన్లను మభ్యపెట్టి చీరలు దొంగిలిస్తున్న ఓ ముఠాను మియాపూర్ పోలీసులు అరెస్టు చేశారు. మియాపూర్ ఏసీపీ శ్రీనివాస్ కుమా ర్, సీఐ క్రాంతి, డీఐ రమేష్‌నాయుడుతో కలిసి మియాపూర్ పోలీస్‌స్టేషన్‌లో విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కృష్ణా జిల్లాకు సంబంధించిన పలువురు ఓ ముఠాగా ఏర్పడి దొంగతనాలకు పా ల్పడుతున్నారు. ఈనెల మూడవ తేదీన మి యాపూర్ ఎంఏనగర్‌లో ఓ వస్త్ర దుకాణంలో ఈ బృందం విక్రేతలను మాయ చేసి విలువైన చీరలను చోరీ చేసింది . దుకాణదారు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టి దొంగల ముఠాను అరెస్టు చేశారు. ఈ ముఠా మియాపూర్, మధురానగర్, సరూర్ నగర్, కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్ల పరిధిలో పలు దుకాణాలలో విలువైన చీరలను దొంగిలించినట్లు పోలీసులు తెలిపారు.



## హఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ క్రియాశీలక సభ్యుల సమావేశం: కైతాపురం జితేందర్

**శేరిలింగంపల్లి,(క్రైమ్ మిర్రర్):** సప్తగిరి ఎన్ క్లేవ్, మదీనగూడ లో, హఫీజ్ పేట్ డివిజన్ బిజెపి అధ్యక్షులు కైతాపురం జితేందర్ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ హఫీజ్ పెట్ డివిజన్ క్రియా శీలక సభ్యుల సమావేశం నిర్వహించడం జరిగింది. సమావే శానికి డివిజన్ ఇంచార్జ్ అరుణ్ కుమార్ బిజెపి సీనియర్ నాయ కులు శేరిలింగంపల్లి అసెంబ్లీ పాల్గొని, మహాత్మ జ్యోతిబా పూలే 198వ జయంతి పురస్కరించుకొని వారి చిత్రపటానికి పూలమాల వేసి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించి, రానున్న రోజుల్లో డివిజన్లో నిర్వహించవలసిన వివిధ కార్యక్రమాలు, సంస్థాగత విషయాలపై చర్చించడం జరిగింది,ఈ కార్యక్రమంలో డివిజన్ బిజెపి క్రియాశీలక సభ్యులు మహేష్ యాదవ్, కోటేశ్వరరావు, అజిత్సే నాపతి, రమణయ్య, రవి గౌడ్, ప్ర థ్వీ కాంత్ గౌడ్, పవన్ కుమార్,సత్యనారాయణ రాజు, రాధాకృష్ణ, నిర్మల,పావని,రవి ముదిరాజ్, శ్రీనివాస్ యాదవ్, కృష్ణంరాజు, కృష్ణయ్య,రామ్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, నవీన్, సుబ్బారావు, శివాజీ, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బలమూ, ధైర్యమూ, పరాక్రమానికి మారుపేరు హనుమాన్: ఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

**కుత్బుల్లాపూర్ (క్రైమ్ మిర్రర్):** 126 – జగద్గిరి గుట్ట డివిజన్ లోని సలాసర్ దేవాలయం వద్ద హిందూవాహిని ఆధ్వర్యంలో నిర్వహించిన హనుమాన్ జయంతి కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ విప్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై రామదూత హనుమాన్‌కి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... బిబలమూ, ధైర్యమూ, పరాక్రమానికి మారుపేరు హనుమాన్ అని అన్నారు. ఆ హనుమంతుడి దయతో ప్రజలంతా సుఖసంతోషాలతో జీవించా లన్నారు. అనంతరం శోభాయాత్ర ర్యాలీని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జగన్, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, విజయ్ రాంరెడ్డి, శ్రీ వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, సీనియర్ నాయకులు కస్తూరి బాల్ రాజ్, బ్రహ్మానంద చారి, మహేందర్, పాపిరెడ్డి, బసవేశ్వర్, ఆజమ్, మనోజ్, నాని, నరేష్, త్రివేణి, హిందూ వాహిని కుత్బుల్లాపూర్ బాగ్ సభ్యులు శ్యామ్, రవి, సంతోష్, ప్రతాప్, షణ్ముఖ్ తదితరులు పాల్గొన్నారు.



# దొంగ బాబా గుట్టు రట్టు

(మొదటి పేజీ తరువాయి)

ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఈస్ట్ జోన్ డీసీపీ డాక్టర్ బాలస్వామి, ఈస్ట్ జోన్ అడిషనల్ డీసీపీ నర్సయ్య, ఏసీపీ జగన్, కాచిగూడ సీఐ జ్యోత్స్న వివరాలు వెల్లడించారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ ఎల్ బీ నగర్ లోని రాక్ టౌన్ కాలనీకి చెందిన ఆంజనేయులు కుమారుడు హరిగెల సాంబశివుడు(45). వృత్తిరీత్యా ప్రైవేట్ ల్యాండ్ సర్వేయర్. ఈజీగా డబ్బులు సంపాదించాలనే ప్లాన్‌తో దొంగ బాబాగా అవతారమెత్తాడు. తిలక్ నగర్ ప్రాంతానికి చెందిన ఆనంద్ కుమార్ భార్య గీత వైద్య (47)దిల్‌సుఖ్‌నగర్‌లోని వశిష్ట జూనియర్ కళాశాలలో లెక్చరర్‌గా పనిచేస్తుంది.సంవత్సరం క్రితం గీతా వైద్య భర్త మృతి చెందాడు. అదే కళాశాల ప్రిన్సిపాల్ సాయంతో సాంబశివుడు గీత వైద్యను పరిచయం చేసుకున్నాడు. ఆమెకు మీ ఇంటికి దోషం ఉందని మీ పేరు మీద బాగాలేదని మీరు చాలా ఇబ్బందులు పడతారని భర్త చనిపోయినట్లే మీ కుటుంబమంతా చనిపోతారని మాయమాటలు చెప్పి దోషం పోవాలంటే శ్రీకాళహస్తిలో పూజలు చేపిస్తామని దానికి రూ. లక్షా 70 వేలు ఖర్చు అవుతుందని ఆమె దగ్గర నుంచి డబ్బులు తీసుకున్నాడు. గత కొన్ని రోజుల తర్వాత మళ్లీ ఆమె దగ్గరకు వెళ్లి మీ కూతురుకు పెళ్లయితే విడాకులు అవుతాయని, అందుకు దోష నివారణకు పెద్ద పూజలు చేయాలని, దానికి లక్షలు ఖర్చు అవుతాయని మాయమాటలు చెప్పాడు. దానికి ఆమె నమ్మి ఆమె దగ్గర ఉన్న 26 తులాల బంగారు నగలు ఇచ్చింది. అంతే కాకుండా ఆమె ఇంటి పత్రాలను సైతం ఇచ్చింది. ఈ విషయం తెలుసుకున్న గీత వైద్య కూతురు ప్రతిఘటించి దొంగ బాబా దగ్గరున్న ఇంటి పత్రాలను తీసుకున్నారు. అనంతరం కాచిగూడ పోలీస్‌స్టేషన్‌లో దొంగ బాబా సాంబశివుడిపై గీత వైద్య ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసుకున్న కాచిగూడ పోలీసులు సాంబశివుని అదుపులో తీసుకొని అతని నుంచి 20 తులాల 54 గ్రాముల బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు.

## శేరిలింగంపల్లి బీఆర్ఎస్ పోస్టర్ ను విడుదల చేసిన రవీందర్ యాదవ్

- భారాస పార్టీనే తెలంగాణకు ఎల్లప్పుడూ రక్ష - రవీందర్ యాదవ్
- ఈ నెల 27న వరంగల్ లో పెద్ద ఎత్తున
- తెలంగాణను అభివృద్ధి చేసిన ఘనత కేసీఆర్



**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** భారత రాష్ట్ర సమితి పార్టీ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని భారాస సీనియర్ లీడర్, శేరిలింగంపల్లి యువనేత రవీందర్ యాదవ్ పిలుపునిచ్చారు. పెద్ద సంఖ్యలో శేరిలింగంపల్లి నుంచి తరలి రావాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో శేరిలింగంపల్లికి ప్రత్యేక స్థానం ఉందన్నారు. శనివారం తన కార్యాలయంలో బీఆర్ఎస్వీ శేరిలింగంపల్లి నియోజవర్గంకు సంబంధించి విద్యార్థులు రూపొందించిన పోస్టర్ ను వారితో కలిసి రవీందర్ యాదవ్ విడుదల చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ ప్రజలకు కొండంత అండ గులాబీ జెండా అని తెలిపారు. ఈ నెల 27న వరంగల్ లోని ఎల్కతుర్తి వద్ద పెద్ద ఎత్తున నిర్వహిస్తున్న రజతోత్సవ సభకు విద్యార్థులు కూడా భారీ సంఖ్యలో తరలి రావాలన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో విద్యార్థులు ప్రధాన పాత్ర పోషించారన్నారు. భారాస అధినేత కేసీఆర్ చేపట్టిన నిరాహార దీక్ష స్ఫూర్తితో విద్యార్థులు ఉద్యమిస్తే పోరాటం మరో స్థాయికి చేరుకుందున్నారు. నాడు ఇద్దరు ఎంపీలతో కేసీఆర్ తెలంగాణ సాధించుకు వచ్చారని కొనియాడారు. కొత్తగా ఏర్పాటు అయిన తెలంగాణ ఆగం కాకుండా కేసీఆర్ నిరంతరం శ్రమించారని చెప్పారు. తెలంగాణను అభివృద్ధి చేసిన చరిత్ర కేసీఆర్ దేనని, దాన్ని పాడు చేసే ఆలోచనతో ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. రజతోత్సవ సభను శేరిలింగంపల్లిలోని ప్రతి ఒక్కరు పెద్ద ఎత్తున తరలి రావాలని ప్రత్యేకంగా కోరారు. ఈ కార్యక్రమంలో రవీందర్ యాదవ్ తో బి ఆర్ ఎస్ యువజన నాయకులు గణేష్ రెడ్డి విద్యార్థి నాయకులు రాజు యామలవలస, మియాపూర్ రాజు, ముజీబ్ ,కోటి, రమణ ,రోహిత్, జస్వంత్ ,తాతాజీ, భార్గవ్ పాటుగా పలువురు బీఆర్ఎస్వీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కుక్కలు.. భౌబోయ్!

(మొదటి పేజీ తరువాయి)

వీధి కుక్కలు, పెంపుడు కుక్కలు రెండూ కూడా కరిచే స్వాభావం కలవేనని, అయితే పెంపుడు కుక్కలకు వ్యాక్సినేషన్‌తో సహా ఎప్పటికప్పుడు ఆహారం, నీళ్లు ఇవ్వడంతో వాటి నుంచి ప్రమాదం ఉండటం లేదు. కానీ వీధి కుక్కలకు సరైన సమయంలో ఆహారం, నీళ్లు దొరకక కనిపించిన వారిపై దాడి చేసి, కరుస్తున్నాయి. ప్రధానంగా పిల్లల మీద ఇవి ఎక్కువ ప్రతాపాన్ని చూపుతున్నాయి. గతేడాది అనేకచోట్ల పిల్లలు, మహిళలపై వీధి కుక్కలు దాడి చేశాయి.

### స్టెరిలైజేషన్ సరిగా జరుగుతుందా?

గ్రేటర్ పరిధిలో 2019 పశుగణన లెక్కల ప్రకారం 51వేల కుక్కలు ఉన్నట్లు గుర్తించారు. కానీ ఆతర్వాత ఇప్పటివరకు గణన జరగలేదు. కానీ వీటి సంఖ్య లక్ష వరకు చేరవచ్చని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ నేపథ్యంలో కుక్కల సంఖ్య ఆధారంగానే ఆస్పత్రుల్లో రేబిస్ వ్యాక్సిన్ నిల్వలు ఉండాలి. కానీ ఆ మేరకు లేవని, అందుకే చాలా మంది ప్రైవేటును ఆశ్రయిస్తున్నట్లు తెలిసింది. అయితే నగరంలో కుక్కల స్టెరిలైజేషన్ ప్రక్రియ ఎంతమేర పకడ్బందీగా జరుగుతున్నదనే దానిపై వైద్యులే అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఒక వీధిలోఉన్న కుక్కను స్టెరిలైజేషన్ చేశామంటూ దానిని మరో వీధిలో వదిలిపెడుతున్న ఉదంతాలు ఉన్నాయని ఫీవర్ ఆస్పత్రికి వచ్చిన బాధితుడి బంధువు ఒకరు చెప్పారు. కాగా, కుక్క కాటుకు గురైన వెంటనే అప్రమత్తమై తగిన జాగ్రత్తలు తీసుకోవడంతో పాటు వెంటనే ఆస్పత్రికి వెళ్లాలని వైద్యులు సూచిస్తున్నారు. గ్రేటర్ పరిధిలో ఫీవర్ ఆసుపత్రి తోపాటు నారాయణగూడలోని ఐపీఎంలో వ్యాక్సినేషన్ ఇస్తున్నారు. గతేడాది ఏప్రిల్–జూన్ వరకు ఫీవర్ ఆస్పత్రిలో 2700 కుక్క కాటు కేసులు నమోదవ్వగా, ఏకంగా 24 మంది మృత్యువాతపడ్డారు. ఈసారి కేవలం ఈ నెల 8-11 వరకు అంటే వారం రోజుల వ్యవధిలోనే 603 కేసులు నమోదు కాగా.. రేబిస్ సోకి విషమ పరిస్థితిలో ఫీవర్ ఆస్పత్రికి వచ్చి చనిపోయిన కేసు ఒకటి నమోదైనట్లు ఆస్పత్రి వర్గాలు తెలిపాయి.



## ఆంజనేయ స్వామిని సన్నిధిలో గోలి శ్రీనివాస్ ప్రత్యేక పూజలు

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** కల్వకుర్తి పట్టణంలోని శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో రాష్ట్ర పోర్ట్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. హనుమాన్ జయంతి సందర్భంగా ఆయన ఆంజనేయ స్వామిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పుట్టారామిరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ అనిల్ కుమార్, మాజీ ఉప సర్పంచ్ నిరంజన్, నాయకులు ప్రభాకర్, దేవస్థానం కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## చలో వరంగల్ రాజతోత్సవ బహిరంగ సభను విజయవంతం చేయండి

### మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్

**రాజపేట, ఏప్రిల్ 12(క్రైమ్ మిర్రర్):** చలో వరంగల్ రజతోత్సవ భారీ బహిరంగ సభ పోస్టర్ రాజాపేట మండల కేంద్రంలో లో ఆవిష్కరించడం జరిగింది. ఈనెల 27వ తేదీన వరంగల్ జిల్లాఎల్కతుర్తి లో జరిగే కెసిఆర్ భారీ బహిరంగ సభకు భారీ ఎత్తున పార్టీ శ్రేణులు కదలి రావాలని ఆలేరు మాజీ శాసన సభ్యురాలు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. దీనికి సంబంధించి పోస్టర్ ఆవిష్కరించడం జరిగినది..ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్, మండల పార్టీ సెక్రెటరీ భాస్కర్ గౌడ్, గుంటి మధుసూదన్ రెడ్డి, ఠాగూర్ ప్రమోద్ సింగ్ ఎర్ర గోకుల జస్వంత్, పల్లె సంతోష్ గౌడ్ గోపగాని యాదగిరి గౌడ్, బెడిదే వీరేశం, కట్కం స్వామి, ఏమ్మా భాస్కర్ గొల్లూరి శ్రీకాంత్, షాగర్ల పరమేష్, గోపగాని శ్రీనాథ్, గంధమల సురేష్ అబ్దుల్ ఆబిద్ పాల్గొన్నారు..



# ప్రతిఒక్కరూ ఆధ్యాత్మిక చింతనను అలవర్చుకోవాలి: రాజ్ కుమార్ రెడ్డి

### రూ.1.25 లక్షలతో హనుమాన్ దేవాలయం ముందు ధ్వజస్తంభ ఏర్పాటు చేయించిన భీష్మరాజ్ ఫౌండేషన్

**నారాయణపేట, క్రైమ్ మిర్రర్:** ప్రతిఒక్కరూ ఆధ్యాత్మిక చింతనను అలవర్చుకోవాలని భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి సూచించారు. నారాయణపేట జిల్లా కేంద్రంలోని శాసనపల్లి రోడ్డులో ఉన్న ఉసిర్ల హనుమాన్ దేవాలయం ముందు భీష్మరాజ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ. 1.25 లక్షలతో నూతనంగా ఏర్పాటు చేసిన ధ్వజస్తంభాన్ని హనుమాన్ జయంతి సందర్భంగా శనివారం రాజ్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉసిర్ల హనుమాన్ ఆలయం వద్ద ధ్వజస్తంభం లేదని గతకొన్ని రోజుల క్రితం నిర్వాహకులు తమను కలిసి విన్నవించారని తెలిపారు. రూ. 1.25 లక్షలతో నూతనంగా ధ్వజస్తంభాన్ని ఏర్పాటు చేయించి ప్రారంభించడం సంతోషంగా ఉందని అన్నారు. అంతకుముందు హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నిర్వాహకులు రాజ్ కుమార్ రెడ్డిని, ఫౌండేషన్ సభ్యులను శాలువలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ నిర్వాహకులు సరాఫ్ నాగరాజు, కొన్నంగిరి హన్మంతు, లక్షణ్,



నారాయణ, ఫౌండేషన్ సభ్యులు గడ్డం తిప్పన్న, బాలాజీ, పోలీసు పటేల్ మధుసూదన్ రెడ్డి, హన్మంతు, రుద్రారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, ఎం.సంతోష్, గోపాల్ గౌడ్, అశోక్, వై.సంతోష్, నర్సింహనాయుడు, చల్లా వెంకటేష్, గోపాల్, శివరాజ్, వంశీరెడ్డిలతో పాటు హరికృష్ణ ప్రభూజీ, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# మునుగోడు లో కల్తీ మద్యం తెచ్చింది ఆయన అనుచరులే

### ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పై మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల విమర్శలు

**చండూరు, క్రైమ్ మిర్రర్:** మునుగోడు నియోజకవర్గం లో కల్తీ మద్యం తెచ్చిన దాంట్లో స్థానిక ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అనుచరులే ఉన్నారని ఇందులో ఆయన వాటా ఎంత అంటూ మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ఘాటుగా విమర్శలు గుప్పించారు . ఈనెల 27న వరంగల్ లో జరిగే పార్టీ రజితోత్సవ మహాసభను జయప్రదం చేయాలని పిలుపునిస్తూ శనివారం చండూరులో జరిగిన బిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల



సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆయన ఈ నియోజకవర్గానికి చేసింది ఏమీ లేదని బెల్ట్ షాపులు రద్దు అని బాటిల్ ధరలు పెంచారని కానీ బెల్ట్ షాపులు అలాగే ఉన్నాయంటూ విమర్శించారు. ఒంటె పెదవుకి నక్క ఆశపడ్డట్టుగానే ఆయన మంత్రి పదవి కోసం ఎదురు చూస్తున్నారని ఆయనకు మంత్రి పదవి వచ్చేది లేదని అభివృద్ధి జరిగేది లేదంటూ విమర్శలు గుప్పించారు. చండూరును సస్యశ్యామల చేస్తానని చెప్పి చండాలం చేశారంటూ మండిపడ్డారు. రోడ్డు విస్తరణకు తానే 30 కోట్లు తెచ్చానని అలాగే అనేక గ్రామీణ రోడ్లకు మంజూరి తెచ్చానని తెలిపారు. అధికారులు పోలీసులు కాంగ్రెస్ కార్యకర్తలారా పనిచేస్తున్నారని తమ కార్యకర్త జోలికి వస్తే సహించేది లేదని వచ్చేది ముమ్మాటికి బిఆర్ఎస్ ప్రభుత్వమేనని వడ్డీకి వడ్డీ చెల్లిస్తామంటూ హెచ్చరించారు. రాష్ట్రంలో పాలనా వైఫల్యం స్పష్టంగా కనబడుతుందని పాలు ఏంటియో నీళ్లు ఏంటో ప్రజలు తెలుసుకున్నారు అన్నారు. అభివృద్ధిని మరిచి కమిషన్లకు, సంపాదనకు ఎగబడ్డారని ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసేందుకు హెలికాప్టర్లలో తిరిగేందుకు పోటిపడి తిరుగుతున్నారు అంటూ ఎద్దేవా చేశారు. హామీలు అమలు చేయకపోగా గత సంక్షేమ పథకాలను కూడా కొనసాగించే పరిస్థితి లేదని లేదన్నారు ఈ ప్రభుత్వానికి సిగ్గు శరం ఉంటే వెంటనే గద్ద దిగాలని తెలిపారు.మండల పట్టణ పార్టీ అధ్యక్షులు బొమ్మరు బోయిన వెంకన్న, కొత్త పాటి సతీష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో పాల్వాయి స్రవంతి రెడ్డి, మునగాల నారాయణరావు, తోకల వెంకన్న, గుర్రం వెంకటరెడ్డి,అన్నపర్తి శేఖర్, యత్తపు మధుసూదన్ రావు, ఉజ్జిని అనిల్ రావు, గుంటి వెంకటేశం, కురుపాటి సుదర్శన్, బొడ్డు సతీష్, తేలు కుంట్ల శేఖర్, జానయ్య, మాధగోని వెంకటేశం పెండ్యాల గీత,సువర్ణ, బోయపల్లి రమేష్, రామన్న, జగదీష్, ఇడికోజు నాగరాజ్, రామకృష్ణ, స్వామి గణేష్, సురేష్, మహేష్, శంకర్, లింగయ్య,

# దంటిక అశోక్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన

### ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

**సంస్థాన్ నారాయణపూర్, ఏప్రిల్ 12(క్రైమ్ మిర్రర్):** కాంగ్రెస్ పార్టీ ఓబీసీ జిల్లా సంయుక్త కార్యదర్శి దంటిక అశోక్ యాదవ్ జన్మదిన వేడుకల సందర్భంగా ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఆయన క్యాంపు కార్యాలయంలో పాల్గొని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఇలాంటి జన్మదిన వేడుకలను మరెన్నో జరుపుకోవాలన్నారు.రాజకీయంగా ఇంకా పదవులతో ముందుకు సాగాలన్నారు. కాంగ్రెస్ పాలన గురించి ప్రజలకు అన్ని విధాలుగా



అండగా నిలబడి గ్రామాలలో సేవ చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట మాజీ కౌన్సిలర్ భరత్,కాంగ్రెస్ పార్టీ గుట్ట అధ్యక్షుడు కానుగు బాలరాజు గౌడ్,బలరాం తదితరులు పాల్గొన్నారు

# సంక్షేమ బోర్డు పరిరక్షణకై కార్మికులు ఉద్యమించాలి.

- ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు గోరేటి రాములు
- ప్రధాన కార్యదర్శి ఎండీ ఇమ్రాన్..

**సంస్థాన్ నారాయణపుర్, ఏప్రిల్ 12(క్రైమ్ మిర్రర్):** ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు పరిరక్షణకై కార్మికులు ఉద్యమించాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి గోరేటి రాములు, ఎండీ ఇమ్రాన్ పిలుపునిచ్చారు. యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపుర్ మండల కేంద్రంలోని రాఘవేంద్ర ఫంక్షన్ హాల్లో జరిగిన భవన నిర్మాణ కార్మిక సంఘం మండల మహాసభ సందర్భంగా ఏర్పాటు చేసిన ఏఐటీయూసీ జెండాను జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ ఇమ్రాన్ ఆవిష్కరించారు అనంతరం మహాసభ చిలువేరు అంజయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పోరాడి సాధించుకున్న సంక్షేమ బోర్డును నేడు అధికారంలో ఉన్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంక్షేమ బోర్డు ను నిర్వీర్యం చేసే కుట్రలు పన్నుతున్నారని దాన్ని కార్మికుల ఐక్యంగా ఉండి పోరాడి తిప్పి కొట్టాలని వారు పిలుపునిచ్చారు. మీసేవ లో థంబ్ విధానాన్ని రద్దు చేయాలని, పెండింగ్ లో ఉన్న క్లైయిమ్స్ విడుదల చేయడం లేదని, ఆన్లైన్లో నమోదు కోసం కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నా సమస్యలు పరిష్కరించడంలో లేబర్ డిపార్ట్మెంట్ వైఫల్యం చెందిందని ఆరోపించారు. ఆన్లైన్ అప్డేట్ పేరుతో కార్మికులకు తీరని అన్యాయం చేస్తున్నారని విమర్శించారు కార్మికులు రోజుల తరబడి లేబర్ కార్యాలయం చుట్టూ తిరగాల్సి వస్తుందని అన్నారు. ప్రమాదంలో మరణించిన కార్మికునికి 10 లక్షలు, సహజ మరణానికి 5 లక్షలు, 50 సంవత్సరాలు నిండిన ప్రతి




కార్మికుని 5000 పెన్షన్ ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈనెల 15వ తేదీన మోటకొండూరు మండల కేంద్రంలో జరిగే భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా 3వ మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షులు కురిమిద్ద శ్రీనివాస్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బచ్చన గోని గాలయ్య, మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్ ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు పిల్లి శంకర్, భవన నిర్మాణ కార్మిక సంఘం%శీ% జిల్లా అధ్యక్షులు దాసరి లక్ష్మయ్య, సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు కలకొండ సంజీవ, రైతు సంఘం నాయకులు మల్లారెడ్డి,బోయ శంకరయ్య జనగాం శంకరయ్య, సత్యనారాయణ ,దుబ్బాక సంజీవ ,బక్క తట్ల లింగస్వామి,జీనుకల నర్సింహా,దుబ్బాక పెద్దులు,బోయ మల్లేష్ తది తరులు పాల్గొన్నారు.

# ప్రధాని ఫోటో పెట్టడానికి భయమెందుకు?

- కేంద్రంలో కాంగ్రెస్ ఉన్నప్పుడు ముఖ్యమంత్రుల ఫోటోలు పెట్టారా?
- బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మద్దిపెల్లి సత్యమ్...

**జగిత్యాల జిల్లా బ్యూరో (క్రైమ్ మిర్రర్):** రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా జారిచేసే రేషన్ కార్డులపై ప్రధానమంత్రి ఫోటో ముద్రించాలనే డిమాండ్ రావడంతో రాష్ట్రం నుండి కట్టిన పన్నులతోనే కేంద్ర ప్రభుత్వం నడుస్తుందని అలాంటప్పుడు కేంద్ర పథకాలకు ముఖ్యమంత్రి ఫోటో పెట్టాలని మంత్రులు తుమ్మల నాగేశ్వరావు, శ్రీధర్ బాబులు మాట్లాడడం సమంజసం కాదని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మద్దిపెల్లి సత్యమ్ అన్నారు.గతంలో అరవై ఏళ్ళు కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో అధికారంలో ఉన్నప్పుడు రాష్ట్రములో ఉన్న కాంగ్రెస్ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ ముఖ్యమంత్రుల ఫోటోలు ఎందుకు పెట్టలేదని ప్రశ్నించారు. కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు తెలంగాణా ఏర్పాటు అయ్యాక బిఆరెస్ ప్రభుత్వంలో మంత్రిగా కొనసాగిన తుమ్మల నాగేశ్వర రావు చంద్రబాబు నాయుడు, చంద్రశేఖర్ రావుల ఫోటోలు పెట్టాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఎందుకు ప్రశ్నించలేదని అన్నారు. ఏపార్టీ అధికారంలోకి వస్తే ఆపార్టీలో చేరి పదవులు అనుభవించే అవకాశవాది తుమ్మలకు ముఖ్యమంత్రి ఫోటో పెట్టాలని ప్రశ్నించే హక్కు లేదన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు లేని ప్రోటోకాల్ ఇప్పుడెలా ఉంటుందని అన్నారు.ఉన్నది ఉన్నట్టు అంటే కాంగ్రెస్ నాయకులకు ఉలుకు ఎక్కువ అని ఆహార భద్రత చట్టం, ఉపాధి హామీ లాంటి పథకాలు కాంగ్రెస్ పార్టీయే ప్రవేశపెట్టిందని అవాకులు చవాకులు పేల్చే



నాయకులు ఆపథకాలకు సంబందించిన వాటిమీద గతంలో ముఖ్యమంత్రుల ఫోటోలు ఎందుకు ముద్రించలేదో ఆత్మవిమర్శ చేసుకోవాలని సూచించారు.రాష్ట్ర ప్రజలు చెల్లించే పన్నుల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ఎవరి వారికి ఉంటుందని వాటిద్వారా రక్షణ, రైల్వే, జాతీయ రహదారులు మొదలగు వాటికి వెచ్చిస్తారని మిగతా వాటిని కూడా రాష్ట్రాల అభివృద్ధికే కేటాయిస్తారని అన్నారు. పన్నులు ప్రజలు చెల్లిస్తున్నారే తప్ప రాష్ట్ర ప్రభుత్వం చెల్లించడం లేదని అలాంటప్పుడు ముఖ్యమంత్రి ఫోటో పెట్టాల్సిన అవసరం లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి నిజంగా చిత్తశుద్ధి ఉంటే జరిగే ప్రతి అభివృద్ధి కార్యక్రమంలో కేంద్ర, రాష్ట్ర వాటాలను సూచించే బోర్డులను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.ఈసమావేశంలో బిజెపి పట్టణ అధ్యక్షులు కొక్కు గంగాధర్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నలువాల తిరుపతి, జిల్లా కోశాధికారి సుంకేటి దశరథ రెడ్డి తదితరులు పాల్గొన్నారు...

# హనుమాన్ జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న

- కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి

**సంస్థాన్ నారాయణపూర్, ఏప్రిల్ 12(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపూర్ మండల కేంద్రంలో కొత్తపేట కాలనీలో హనుమాన్ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి హాజరై హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి నరసింహ,క్రైమ్ మిర్రర్ రిపోర్టర్ ఉప్పల వెంకటేష్, గునిగంటి రాజు, బద్దుల మురళి



యాదవ్, ఈసం శివకుమార్, కాలే వెంకటేష్, కోటి, గుజ్జుల మునయ్య, చెదురుపల్లి పాండయ్య, వినుకొండ రాములు, బోయిని యాదయ్య, బైకని విజయ్, నరేందర్, బోయిని దశరథ, బంగారు సత్తి, బోయిని సుధాకర్, చింతల బుగ్గయ్య తదితరులు పాల్గొన్నారు.

## గ్రూపు-1 పరీక్షల్లో సత్తా చాటిన సల్ల వీణను సన్మానించిన రాజ్ కుమార్ రెడ్డి



**నారాయణపేట, క్రైమ్ మిర్రర్:** గ్రూపు-1 పరీక్షల్లో నారాయణపేట పట్టణానికి చెందిన ఆర్టీసీ కండక్టర్ సల్ల శ్రీనివాస్-వసుంధరల కుమార్తె సల్ల వీణ ఇటీవల విడుదలైన గ్రూపు-1 ఫలితాల్లో 485.5 మార్కులను సాధించారు. విషయాన్ని తెలుసుకున్న భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి... ఫౌండేషన్ సభ్యులతో కలిసి శనివారం వారి నివాసానికి తరలివెళ్లి పుష్పగుచ్ఛాన్ని అందజేసి శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు గడ్డం తిప్పన్న, బాలాజీ, పోలీసు పటేల్ మధుసూదన్ రెడ్డి, హన్మంతు, రుద్రారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, ఎం.సంతోష్, గోపాల్ గౌడ్, అశోక్, వై.సంతోష్, నర్సింహనాయుడు, చల్లా వెంకటేష్, గోపాల్, శివరాజ్, వంశీరెడ్డి, వీణ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## చండూరు రెవెన్యూ డివిజన్ పరిధిలో జూనియర్ సివిల్ జడ్జ్ కోర్టు ఏర్పాటు చేయాలి

- బీజేపీ నియోజకవర్గ అసెంబ్లీ జాయింట్ కన్వీనర్ కాసాల జనార్దన్ రెడ్డి

**చండూరు, క్రైమ్ మిర్రర్:** బీజేపీ మునుగోడు నియోజకవర్గ అసెంబ్లీ జాయింట్ కన్వీనర్ కాసాల జనార్దన్ రెడ్డి చండూరు మండల కేంద్రంలో శనివారం విలేకరులతో మాట్లాడుతూ అన్ని సౌకర్యాలు కలిగిన చండూరు మున్సిపల్ కేంద్రంలో జూనియర్ సివిల్ జడ్జ్ కోర్టును మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. రెవెన్యూ డివిజన్ అయినందున కోర్టు కూడా అందుబాటులో ఉంటే స్థానిక ప్రజలకు మేలు జరుగుతుందని తెలిపారు. నాంపల్లి, మర్రిగూడ మండలాల ప్రజలు దేవరకొండకు వెళ్లలేక ఇబ్బందులు పడుతున్నారని, అలాగే మునుగోడు, గట్టుప్పల్ మరియు చండూరు మండలాల ప్రజలు కూడా జిల్లా కేంద్రానికి వెళ్లలేక న్యాయస్థానాలకు దూరమవుతున్నారని, అందుకే ఈ ఐదు మండలాల ప్రజలకు రెవెన్యూ డివిజన్ ఉన్నందున కోర్టు కూడా ఏర్పాటు చేస్తే ప్రజలకు మేలు జరుగుతుందని భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో డిమాండ్ చేశారు. చండూరులో కోర్టు ఏర్పాటు చేయాలన్న డిమాండ్ కొన్నాళ్లుగా ఉందని, ఈ ప్రాంతం కంటే తక్కువ అర్హత ఉన్న ప్రాంతాలలో కూడా ఇప్పటికే కోర్టులు ఏర్పాటు అయ్యాయని అన్ని అర్హతలున్న చండూరులోనూ కోర్టు ఏర్పాటు చేయాలని కోరారు.



# యువత ఆన్ లైన్ బెట్టింగ్ కు బానిస కావొద్దు

**బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు డా. ర్యాకల శ్రీనివాస్‌లి**



**క్రైమ్ మిర్రర్ భువనగిరి:యాదాద్రి భువనగిరి జిల్లా:** యువత, విద్యార్థులు ఆన్ లైన్ అక్రమ క్రికెట్ బెట్టింగ్ యాప్ లకు అలవాటు వడి అప్పుల పాలై జీవితాలు నాశనం చేసుకొని ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారని బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు,సామజిక వేత్త, ఆర్ ఎస్ కె ఫౌండేషన్ అధినేత డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ అన్నారు. అక్రమ బెట్టింగ్ యాప్లలో బెట్టింగ్ కు పాల్పడి ఆన్లైన్ గేమ్స్ ఆడి తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించవచ్చు అన్న భ్రమలో యువత విద్యార్థులు బెట్టింగ్ యాప్స్ కి బానిసలుగా మారి అప్పులపాలై ప్రాణాల మీదకు తెచ్చుకొని విలువైన ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు. సోషల్ మీడియాలో వీటిని ప్రోత్సహించడం వల్ల యువతలో దీని వ్యసనం పెరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. తల్లిదండ్రులు తమ పిల్లల కదలికలపై నిఘా పెట్టి తప్పుడు మార్గంలో పయనించకుండా జాగ్రత్త వహించాలని కోరారు. తల్లిదండ్రులు పిల్లలపై కోటి ఆశలతో రెక్కలు ముక్కలు చేసుకుని ఉన్నతమైన విద్యలు చదివించి ఉద్యోగాలలో స్థిరపడతారని ఆశతో ఉన్నారని అలాంటి గొప్ప తల్లిదండ్రుల ఆశలుని కలు చేయవద్దని తెలిపారు. యువత పెడదారిని వదిలి సన్మార్గంలో నడిచి తల్లిదండ్రులు, పెద్దల గురువుల మాటలు విని ప్రయోజకులుగా ఎదగాలన్నారు. పిల్లలు ఉన్నత స్థాయిలో కూర్చున్నప్పుడే తల్లిదండ్రులతో పాటు సమాజం కూడా మనల్ని గౌరవిస్తుందని తెలిపారు.

# ఘనంగా హనుమాన్ జయంతి ఉత్సవాలు

**గుండాల క్రైమ్ మిర్రర్:యాదాద్రి భువనగిరి జిల్లా:** గుండాల మండలంలోని వివిధ గ్రామాలతో పాటు గుండాల మండల కేంద్రంలో హనుమాన్ జయంతి నీ పురస్కరించుకొని నైజాం నవాబుల కాలమనాడు కాకతీయుల పర్యవేక్షణలో ఈ ప్రాంతంలో ప్రతి రామాలయం వేణుగోపాలస్వామి గుడిలో ఏర్పాటు చేసిన నాటి వీర హనుమాన్ పంచలో విగ్రహాన్ని మండల కేంద్రంలో ప్రతి గల్లి గల్లి తిప్పి జై హనుమాన్ నినాదాలు చేస్తూ యువత మండల కేంద్రంలో భాజా భజంత్రీలు డిజె భజన భక్తి మండలి ఆధ్వర్యంలో భారీ ర్యాలీ మధ్య స్వామివారి జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు అనంతరం ఆంజనేయస్వామి ఆలయం వద్ద భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి ఉప్పుల రమేష్ శర్మ కూడా పర్తి శేఖర్ ఆవుల సాయిప్రసాద్ రొయ్యల ఉపేందర్ ఎలికట్టి శేఖర్ పండుగ ఉపేందర్ ఆవుల శివ అన్నెపర్తి యాదగిరి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



# "గావ్ చలో – బస్తీ చలో అభియాన్ "

**చండూరు, క్రైమ్ మిర్రర్:** గావ్ చలో – బస్తీ చలో అభియాన్ " కార్యక్రమంలో భాగంగా శనివారం మునుగోడు నియోజకవర్గం చండూర్ మండలం కొండాపురం గ్రామంలో ప్రజలతో మమేకమయ్యి శ్రీ విజయ సిద్దేవశ్వర స్వామి దేవాలయంలో స్వచ్ఛభారత్ చేసి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అంగన్వాడీ కేంద్రాన్ని మరియు రేషన్ షాపును స్థానిక పార్టీ నాయకులతో కలిసి సందర్శించిడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధికార ప్రతినిధి నకిరేకంటి లింగస్వామి మాట్లాడుతూ అంగన్ వాడీ కేంద్రాల్లో గత 10 రోజుల నుండి పిల్లలకు కోడి గుడ్ల సరఫరా చేయడం లేదని సంబంధిత అధికారులకు ఫోన్ లో ఫిర్యాదు చేసి వెంటనే సరఫరా చేయాలనీ కోరారు. ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన పథకంలో భాగంగా సన్నబియ్యాన్ని పంపిణీ చేస్తున్న రేషన్ కేంద్రాన్ని సందర్శించి కేంద్రంలోని మోదీ ప్రభుత్వం చేపట్టిన సన్నబియ్యం పంపిణీతో పేదవాడి కుటుంబం ఆనందంతో పెద్దోళ్ళు తినే బియ్యం పేదోళ్లు తింటున్నారని వారు ఈ సందర్భంగా సంతోషం వ్యక్తం చేశారు. కరోనా సమయం నుంచి గడిచిన 5 సంవత్సరాలుగా కేంద్రం దేశవ్యాప్తంగా ఉచిత బియ్యం పంపిణీ చేయడం వలన బడుగు, బలహీన,దళిత,గిరిజన, మైనారిటీ పేదలు లబ్ధిపొందుతున్నారని అన్నారు. పదేళ్ల మోడీ పాలనా,సంక్షేమ పథకాల్ని గ్రామంలోని ప్రజలకు వివరించడమైనది. శాసనసభ ఎన్నికల ముందు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు



ఇచ్చిన హామీలను నెరవేర్చలేదు ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని,కాంగ్రెస్ పార్టీ గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీల హామీల అమలు ఒత్తిడి చేసేందుకే బిజెపి పోరాటం చేస్తుందని,ఆరు గ్యారెంటీలను అమలు చేయాలనీ,ఏడాది కాలం గడిచిపోయినా అమలు చేయలేదని తక్షణమే వాటిని అమలు చేయాలనీ కోరుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి లబ్ధిదారులతో నియోజకవర్గం వ్యాప్తంగా దరఖాస్తులు స్వీకరిస్తున్నామన్నారు. ఆడబిడ్డల పెళ్లికి తులం బంగారం ఇస్తామని చెప్పి నేటికీ అమలు చేయకపోవడం సిగ్గు చేటన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి సీనియర్ నాయకులు చంద్రయ్య గారు బిజెపి మండలం ఉపాధ్యక్షులు సిలివేరు వెంకన్న శివరాత్రి వెంకన్న బూత్ అధ్యక్షులు గిరి శివ , మరియు తదితరులు పాల్గొన్నారు.

# దేవతలగుట్టలో ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు



**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** హనుమాన్ జయంతి సందర్భంగా బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాలాపూర్ లో గల దేవతల గుట్ట శ్రీ స్వయంభూ ఆంజనేయ స్వామి దేవాలయంలో నిర్వహించిన హనుమాన్ జయంతి పూజ కార్యక్రమంలో పాల్గొన్న టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మాజీ మేయర్ చిగిరింత పారిజాత నరసింహారెడ్డి, గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ డైరెక్టర్ బోయపల్లి గోవర్ధన్ రెడ్డి, హైదరాబాద్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పన్నాల రాజేందర్ రెడ్డి, మాజీ డైరెక్టర్ బొర్రా జగన్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు వంగేటి ప్రభాకర్ రెడ్డి, పెద్దబావి సుదర్శన్ రెడ్డి, బండారి మనోహర్, ఎర్ర జైహింద్, దేవాలయ కమిటీ అధ్యక్షుడు కళ్ళెం నిరంజన్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ చిగిరింత దయాసాగర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సాయి, నాయకులు జక్కిడి విష్ణువర్ధన్ రెడ్డి, గుర్రం లక్ష్మారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ టి ఆర్ నగర్ లో ఘణంగా హనుమాన్ జయంతి వేడుకలు



**కూకట్ పల్లి, ఏప్రిల్ 12 (క్రైమ్ మిర్రర్) :** హనుమాన్ జయంతి సందర్భంగా ఆల్విన్ కాలనీ 124 డివిజన్ పరిధిలోని ఎన్ టి ఆర్ నగర్ యూత్ అసోసియేషన్ వాళ్ళు నెలకొల్పిన హనుమాన్ మండపాన్ని యువకుల ఆహ్వానం మేరకు సీనియర్ నాయకులు జిల్లా గణేష్ నేత దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హనుమ వంటి ధైర్యం, ఉన్నత శీలం, నా అనుకున్న వాళ్ళ కోసం దేనికైనా వెనుకాడక పోవడం వంటి లక్షణాలు రావాలని ఆకాంక్షించారు. హనుమా అంటే వస్తాడో లేదో కానీ జై శ్రీరామ్ అంటే మాత్రం తప్పకుండా మన పై ఆయన ఆశీస్సులు ఉంటాయని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సాయి, నాగరాజు, రగు, సూరి, శ్రీనాథ్, పవన్, రమేష్, మహేష్, కిరణ్, ఖాజా, తదితరులు పాల్గొన్నారు.

# దేవతలగుట్టలో ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

**స్వామి వారి ఆశీర్వాదాలు ఎల్లప్పుడూ మనతో ఉండాలి : ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి**



**బాలాపూర్ క్రైమ్ మిర్రర్):** బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాలాపూర్ దేవతల గుట్ట శ్రీ స్వయంభు ఆంజనేయ స్వామి దేవాలయంలో జరిగిన హనుమాన్ జయంతి కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించిన మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గము ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి. ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించిన సబితా ఇంద్రారెడ్డికి వేద పండితులు స్వామివారి తీర్థ ప్రసాదములు అందజేసినారు. ఈ సందర్భంగా సబితా ఇంద్రా రెడ్డి మాట్లాడుతూ హనుమాన్ జయంతిని పురస్కరించుకుని శ్రీరాముడు అరణ్యవాసంలో ఉన్నప్పుడు ఆంజనేయ స్వామితో శ్రీరాముడికి ఏర్పడిన అనుబంధం ఎలాంటిదంటే రావణుడు సీతామాతను అపహరించుకు పోయినప్పుడు, తిరిగి సీతామాతను శ్రీరాముడికి అప్పగించేంత వరకు ధర్మకార్యంలో శ్రీరాముడికి అండగా ఉంటాడు. రావణాసురుడి అంతం తర్వాత ఈ విజయం హనుమంతుడు లేనిదే మనకు దక్కేది కాదని, ఎప్పుడైతే శ్రీరాముడికి పట్టాభిషేకం జరిగిందో ఆరోజే ప్రజలందరికీ శ్రీరాముడు ప్రకటించిన మాట అప్పటినుంచి చైత్ర శుద్ధ పౌర్ణమి రోజు హనుమాన్ విజయోత్సవంగా జరుపుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ నాయకులు కార్యకర్తలు, అభిమానులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# “గావ్ చలో - బస్తీ చలో అభియాన్

**చండూరు, క్రైమ్ మిర్రర్ :** కార్యక్రమంలో భాగంగా ఈరోజు మునుగోడు నియోజకవర్గం చండూర్ మండలం బోడంగిపర్తి గ్రామంలో ప్రజలతో మమేకమయ్యి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో స్వచ్ఛభారత్ చేసి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం అంగన్వాడీ కేంద్రాన్ని మరియు రేషన్ షాపును స్థానిక పార్టీ నాయకులతో కలిసి సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా బీజేవైఎం రాష్ట్ర నాయకుడు పిన్నింటి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ అంగన్ వాడీ కేంద్రాల్లో గత 10 రోజుల నుండి పిల్లలకు కోడి గుడ్ల సరఫరా చేయడం లేదని సంబంధిత అధికారులకు ఫోన్ లో ఫిర్యాదు చేసి వెంటనే సరఫరా చేయాలనీ కోరారు. ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన పథకంలో భాగంగా సన్నబియ్యాన్ని పంపిణీ చేస్తున్న రేషన్ కేంద్రాన్ని సందర్శించి కేంద్రంలోని మోదీ ప్రభుత్వం చేపట్టిన సన్నబియ్యం పంపిణీతో పేదవాడి కుటుంబం ఆనందంతో పెద్దోళ్ళు తినే బియ్యం పేదోళ్లు తింటున్నారని వారు ఈ సందర్భంగా సంతోషం వ్యక్తం చేశారు. కరోనా సమయం నుంచి గడిచిన 5 సంవత్సరాలుగా కేంద్రం దేశవ్యాప్తంగా ఉచిత బియ్యం పంపిణీ చేయడం వలన బడుగు, బలహీన,దళిత,గిరిజన, మైనారిటీ పేదలు లబ్ధిపొందుతున్నారని అన్నారు. పదేళ్ల మోడీ పాలనా,సంక్షేమ పథకాల్ని గ్రామంలోని ప్రజలకు వివరించడమైనది. శాసనసభ ఎన్నికల ముందు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ఇచ్చిన హామీలను నెరవేర్చలేదు ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని,కాంగ్రెస్ పార్టీ గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో



ఇచ్చిన ఆరు గ్యారెంటీల హామీల అమలు ఒత్తిడి చేసేందుకే బిజెపి పోరాటం చేస్తుందని,ఆరు గ్యారెంటీలను అమలు చేయాలనీ,ఏడాది కాలం గడిచిపోయినా అమలు చేయలేదని తక్షణమే వాటిని అమలు చేయాలనీ కోరుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి లబ్ధిదారులతో నియోజకవర్గం వ్యాప్తంగా దరఖాస్తులు స్వీకరిస్తున్నామన్నారు. ఆడబిడ్డల పెళ్లికి తులం బంగారం ఇస్తామని చెప్పి నేటికీ అమలు చేయకపోవడం సిగ్గు చేటన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బూత్ అధ్యక్షులు కట్కూరి రామలింగయ్య గారు , సరికొండ సైదులు ,బిజెపి మండల నాయకులు బరిగెల లింగస్వామి గారు ,సిరికొండ పెద్ద సైదులు ,గ్రామ బిజెపి నాయకులు వరికుప్పల మహేష్ ,సాగర్ల యాదయ్య మరియు తదితరులు పాల్గొన్నారు.

# సూరారం గ్రామంలో మహనీయుడి విగ్రహావిష్కరణ

- డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్
- ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు, మాజీ జెడ్పీ చైర్మన్ జక్కు శ్రీ హర్షిని

**క్రైమ్ మిర్రర్, మహాదేవ్ పూర్ ప్రతినిధి:** మహదేవ్ మండలం సూరారం గ్రామంలో డాక్టర్ బీర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది ఘనంగా జరిగింది, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ విగ్రహావిష్కరణ చేసి మహనీయుడి విగ్రహానికి పూలమాలలు వేసి సత్కరించారు. అనంతరం దళిత నాయకులు, ప్రజా ప్రతినిధులతో పూలదండలు వేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విగ్రహ ఆవిష్కరణ సభలో మాజీ మంత్రి మాట్లాడుతూ ప్రపంచంలో యుద్ధాలతో సాధించలేనిది, కేవలం జ్ఞానంతో రాజ్యాంగాన్ని సాధించిన మొదటి వ్యక్తి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అని అన్నారు. అణచివేత, చిన్నచూపునకు గురైనా అంబేద్కర్ ప్రపంచ దేశాలకు వెళ్లి ఎవరూ సాధించలేని ఉన్నత చదువులు చదివి భారతదేశానికి వచ్చి రాజ్యాంగాన్ని రచించి అన్ని వర్గాల మన్ననలు పొందారన్నారు. మానవ సంబంధాలన్నీ ఆర్థిక సంబంధాలేనని, నిరంతరం జ్ఞానం కోసం శ్రమిస్తూ తాము తక్కువ కాదనే దృక్పదంలో ఉండాలన్నారు. ఏ వర్గమైనా అంబేద్కర్ జీవిత పాఠాన్ని ఆదర్శంగా తీసుకోవాలని, ఈ దేశంలో ప్రతి వారికి కావాల్సిన వ్యక్తి అంబేద్కర్ అని, ఒక వర్గం, కులానికి కాదని, అందరి కోసం



రాజ్యాంగాన్ని రచించిన మహా మేధావని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ సర్పంచ్ నాగుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ అంబేద్కర్ జీవితం అనుసరించాల్సిన మార్గమన్నారు. బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం, విద్యా, ఉద్యోగం, రాజకీయాల్లో పేదలకు ప్రాతినిధ్యం కోసం ఆయన చేసిన సేవలు రాజ్యాంగం ద్వారా పేదలకు కల్పించిన హక్కుల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీ చైర్మన్ జక్కు శ్రీహర్షిని, దళిత సంఘం నాయకులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# శివ కాలభైరవ ఆధ్యాత్మిక పాటను ఆవిష్కరించిన రాజ్ కుమార్ రెడ్డి

**నారాయణపేట, క్రైమ్ మిర్రర్:** నారాయణపేట జిల్లా కేంద్రానికి చెందిన కె.నాగరాణి రచించి, దర్శకత్వం వహించిన శివ కాలభైరవ ఆధ్యాత్మిక పాటను హనుమాన్ జయంతి సందర్భంగా శనివారం నారాయణపేటలో భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి లాంఛనంగా పాటను ఆవిష్కరించారు ఈ సందర్భంగా రాజ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ చక్కని ఆధ్యాత్మిక కథతో రూపుదిద్దుకున్న శివ కాలభైరవ ఆధ్యాత్మిక పాటను యూట్యూబ్ ద్వారా ప్రతిఒక్కరూ చూసి ఆదరించాలని ప్రేక్షకులను కోరారు. నారాయణపేటకు చెందిన పేద కళాకారుని కె.నాగరాణి రచించి, దర్శకత్వం వహించిన శివ కాలభైరవ ఆధ్యాత్మిక పాటకు భీష్మరాజ్ ఫౌండేషన్ తరపున ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. ఇలాంటి పేద కళాకారులను ప్రోత్సహించేందుకు తమ ఫౌండేషన్ ఎల్లప్పుడు ముందుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు గడ్డం తిప్పన్న, బాలాజీ, పోలీసు పటేల్ మధుసూదన్ రెడ్డి, హన్మంతు, రుద్రారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, ఎం.సంతోష్, గోపాల్ గౌడ్, అశోక్, వై.సంతోష్, నర్సింహనాయుడు, చల్లా వెంకటేష్, గోపాల్, శివరాజ్, వంశీరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా శ్రీ హనుమాన్ జయంతి వేడుకలు

- భారీ సంఖ్యలో దర్శించుకున్న శ్రీ వీరాంజనేయ భక్తులు ...!
- కోరిన కోరికలు తీర్చే అబయాంజనేయుడు అని భక్తుల నమ్మకం,,!
- అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసిన రాంచెంద్ర పూర్ గ్రామస్తులు...

**కొందుర్గు:క్రైమ్ మిర్రర్:-**హనుమాన్ జయంతి సందర్భంగా శనివారం రోజు కొందుర్గు మండల వ్యాప్తంగా పలు గ్రామలలో ఘనంగా జరుపుకున్నారు హనుమాన్ భక్తులు,కొందుర్గు మండలం రాంచెంద్ర పూర్ గ్రామ సమీపంలో గల శ్రీ వీరాంజనేయస్వామి గుడిలో గ్రామస్తుల ఆధ్వర్యంలో ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు జరిపారు, గ్రామస్తులు గుడిని మామిడి ఆకులు, పూల తోరణాలతో, విద్యుత్ కాంతి వెలుగుల తో సుందరంగా అలంకరిచి స్వామి వారికీ ప్రత్యేక పూజలు నిర్వహించారు,ఆలయ పూజారి గురు ప్రసాద్ ఆధ్వర్యంలో గుడిలో పూజలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమనికి భారీ సంఖ్యలో భక్తులు వచ్చి దర్శించు కున్నారు, గ్రామస్తులు ఏర్పాటు చేసిన అన్నదానం కార్యక్రమం లో భక్తులు పాల్గొని విజయవంతం చేశారు, రేగడి చిల్కమర్రి గ్రామం నుండి అనేక మంది హనుమాన్ భక్తులు వాహనాలతో ర్యాలీ గా విచ్చేసి శ్రీ జై శ్రీరామ్ జై హనుమాన్ అని ఆలయ ప్రాంగణం అంత మారుమోగించారు అనంతరం వీరాంజనేయుడిని దర్శనం చేసుకుని తీర్థ ప్రసాదా లు స్వీకరించారు. ఇక్కడి ప్రత్యేకత శ్రీ వీరాంజనేయుస్వామిని దర్శించుకొన్న భక్తులకు కోరిన కోరికలు తీరుతాయని భక్తుల నమ్మకం, ప్రతి రోజు ఇక్కడికి అనేక మంది భక్తులు వచ్చి దర్శించుకుంటారు.

## ఘనంగా హనుమాన్ జయంతి ఉత్సవాలు

- హనుమంతుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి : యేల్మేటి అమరేందర్ రెడ్డి

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** హనుమాన్ జయంతి సందర్భంగా బాలాపూర్ మండల పరిధిలోని పలు ఆంజనేయ స్వామి ఆలయంలో హనుమాన్ జయంతి వేడుకలు శనివారం నాడు ఘనంగా నిర్వహించారు. బాలాపూర్ లోని ఆంజనేయ స్వామి దేవాలయం,



దేవతలగుట్ట హనుమాన్ ఆలయంలో, కొత్తపేట వెంకటాపురం లోని ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంలో నిర్వహించిన హనుమాన్ జయంతి ఉత్సవాలలో పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించిన టిపిసిసి కార్యదర్శి యేల్మేటి అమరేందర్ రెడ్డి. ఆంజనేయ స్వామి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని జీవితంలో కష్టాలను ఎదుర్కొనే శక్తిని ప్రసాదించాలని ఆ స్వామి వారిని కోరుకున్నానని అమరేందర్ రెడ్డి తెలిపారు. ఈ పూజా కార్యక్రమంలో వంగేటి మధుసూదన్ రెడ్డి, సమ్ రెడ్డి నారాయణ రెడ్డి, సమ్ రెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎలిమేటి చలపతి రెడ్డి, ఇరువంటి సురేష్, ఇరువంటి వీరేశ్, తేకుల శశిధర్ రెడ్డి, రామస్వామి అంజనేయులు, రాజేష్ ఠాకూర్, సిల్వేరి సాంబ శివ, రాజు, శ్రవణ్, మల్లేశ్ యాదవ్, విజయ్, శ్రీను, సంజు సింగ్, దండు విజయ్, దండు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# బివిఆర్ఐటి లో ఘనంగా ఎథీన్స్ 2025 సాంస్కృతిక ఉత్సవలు

- ఉల్లాసభరితంగా కేరింతలతో ఆట పాటలతో మునిగి పోయిన విద్యార్థులు
- ఉల్లాస భరితమైన సాంస్కృతిక కార్యక్రమం ఎథీన్స్ 2025

**హత్నూర, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి ఏప్రిల్ 12:** నర్సాపూర్ లోని బివి.రాజు సాంకేతిక విద్యాసంస్థ లో 28వ వార్షికోత్సవాల సందర్భంగా రెండవ రోజ విద్యార్థులచే ఒక ఉల్లాస భరితమైన సాంస్కృతిక కార్యక్రమం “ఎథీన్స్ 2025 ఘనంగా నిర్వహించారు. విద్యారని, విద్యార్థులు ఎల్లపుడు పుస్తకాలతో, కోడింగులతో, హ్యకథాన్స్ తో ప్రాజెక్టులతో ఇంటర్న్‌షిప్ తొ బిజీ, బిజీ జీవితం నుండి సాంస్కృతిక కార్యక్రమాలతో ఉల్లాసభరితంగా కేరింతలతో ఆటపాటలతో మునిగి పోయారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా. సంజయ్ దూబే మాట్లాడుతూ.. విద్యతో పాటు విద్యార్థలకు అవసరమైన సాంస్కృతిక కార్యక్రమలు నిరంతరం కన్పిస్తామని చెప్పారు. తద్వారా విద్యార్థులు విద్యతో పాటు సాంస్కృతిక అవగాహన, సానుకూల అబ్యాసన వాతావారణాన్ని సృష్టించటంలో ప్రపంచ అవగాహనను అర్థం చేసుకొనుటలో విభిన్న సంస్కృతులను ప్రత్యక్షంగా చూడటం, చేయటం వలన విద్యార్థులతో సహనం మరియు సానుభూతి పెరిగి వారి మానిసిక బత్తిడి నుండి ప్రశాంత వాతావరణానికి వస్తారని చేప్పారు. అనంతరం కళాశాల డైరికల్ డా.కె. లక్ష్మి ప్రసాద్ మాటాడుతూ.. తమ కళాశాలలో సాస్కృతిక కార్యక్రమాలు విద్యార్థుల యొక్క కళ, సంగీతం. నృత్యం, నాటకం ద్వార సృజనాత్మకంగా తమని తాము మలుచుకొనేందుకు ఈ కార్యక్రమలు ఒక వేదికగా నిపిస్తాయని విద్యార్థి యొక్క భావవ్యక్తీకరణ, మేదోవికాసానికి నిర్మాణాత్మక వాతావరణంలో విద్యార్థలు తమ ఆలోచనలకు పదును పెట్టేందుకు దోహదం చేస్తామని చెప్పారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వివిధ రకాలైన నాట్యనందన, ప్రదర్శిన, స్టాండ్డ్ ఆఫ్ కామెడీ, %=ఞూ% ద్వారా మాస్టక క్లాన్, ఆటోఎక్స్ షో, డ్యాన్స్ క్రూ, స్టేట్ ప్లే, సాంస్కృతిక ప్రదర్శన, కాన్ ప్లే, చిత్రోత్సవం, ఫిల్మ్ ఫెస్ట్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫిల్మ్ జర్నలిస్టు అయిన రామ్ వెంకటశ్రీకర్, రైటర మరియు డైరెక్టర్ వివేక్ ఆత్రేయ’ పాల్గోని విద్యార్థులతో సందడి చేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో డా.దశరథరామయ్య, డా.అనుపము, వివిధ విభాగాల అధిపతులు బోధన, బోధనేతర సిబ్బంది మరియు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.



# కూకట్ పల్లి నియోజకవర్గ సమస్యలపై మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్ ని కలిసి వినతి పత్రం అందించిన ఎమ్మెల్యే, కార్పొరేటర్లు

**కూకట్ పల్లి, ఏప్రిల్ 12 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు నియోజకవర్గ కార్పొరేటర్లు తో మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్ ని కలిసి నియోజకవర్గ సమస్యలపై వినతి పత్రాన్ని అందించారు. ఇందులో ప్రధానంగా కేంద్ర ప్రభుత్వం ఆధీనంలో ఉన్న రైల్వే లైన్లు, రోడ్లుకు సంబంధించి సమస్యలు పరిష్కరించి నిధులు కేటాయించే విధంగా చర్యలు తీసుకోవాలని వివరించారు. ముఖ్యంగా అల్లాపూర్ లోని యూసఫ్ నగర్ స్మశాన వాటిక నుంచి గాయత్రీ నగర్ వరకురైల్వే అండర్పాస్ లైన్ అలాగే మూసాపేట్ నుంచి రాజీవ్ గాంధీ నగర్ వరకు లింకు రోడ్డు పునరుద్ధరించి దాని నిర్మాణానికి సంబంధించి గుడ్ షెడ్ రోడ్డు రోడ్ నుంచి గ్లాస్ ఫ్యాక్టరీ వరకు రైల్వే అండర్ పాస్ నిర్మాణం చేపట్టే విధంగా, అలాగే నియోజకవర్గంలో డ్రైనేజ్, కమ్యూనిటీ హాల్స్ నిర్మాణం, ఇతర మౌలిక సదుపాయాల కొరకు నిధులు కేటాయించాలని కోరారు. దీనికి ఈటెల రాజేందర్ సానుకూలంగా స్పదించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ముద్దం నరసింహ యాదవ్, పండాల సతీష్ గౌడ్, ఆవుల రవీందర్ రెడ్డి, జూపల్లి సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్ పగుడాల బాబురావు, మేడ్చల్ జిల్లా మైనార్టీ అధ్యక్షుడు మహమ్మద్ గౌసిద్దీన్, మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్, నాయకులు అంబటి శ్రీనివాస్, సత్యం, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



# సెక్యూరిటీ గార్డ్ కార్మికునికి రావలసిన వేత్తనం ఇప్పించిన శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి సింగ్

**కూకట్ పల్లి, ఏప్రిల్ 12 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి నియోజకవర్గంలోని ప్రశాంత్ నగర్ ఇండస్ట్రీ పరిధిలోని “త్రాడ్ ఐ సెక్యూరిటీ అలియాన్స్ సర్వీసెస్” కంపెనీ లో సెక్యూరిటీ గార్డ్ గా గత కొన్ని సంవత్సరాల నుంచి పని చేస్తున్నా, జితేందర్ కుమార్ సెక్యూరిటీ కార్మికుడు, కొన్ని అనివార్య కారణాలవల్ల డ్యూటీ మానేయడం జరిగింది. సెక్యూరిటీ గార్డ్ జితేందర్ కుమార్ కు రావలసిన గత సంవత్సరం అక్టోబర్ నెల వేత్తనం ఇవ్వాల్సి ఉండగా త్రాడ్ ఐ సెక్యూరిటీ అలియన్స్ సర్వీస్ సెక్యూరిటీ కాంటాక్ట్, వేత్తనం ఇవ్వకుండా దుర్భాషలాడి సెక్యూరిటీ గార్డ్ ను నిర్లక్ష్యం చేస్తూ పంపించేవాడు. సెక్యూరిటీ కార్మికునికి ఏం చేయాలో అర్థం కాక ఎవరైతే మనకు న్యాయం చేస్తారో అని తోటి సెక్యూరిటీ మిత్రులు ద్వారా తెలుసుకొని, బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి కార్యాలయం వద్దకు వెళ్లి సెక్యూరిటీ గార్డ్ కి జరిగిన అన్యాయం గురించి వివరించారు. వెంటనే స్పందించిన కార్మిక నాయకుడు రవి హుటాహుటిన త్రాడ్ ఐ సెక్యూరిటీ అలియాన్స్ సర్వీసెస్ సెక్యూరిటీ మేనేజ్ మెంట్ దగ్గరికి వెళ్లి సెక్యూరిటీ కార్మికుడికి గత సంవత్సరం అక్టోబర్ నెల వేత్తనం రావాల్సి ఉండగా వెంటనే మాట్లాడి, సెక్యూరిటీ గార్డ్ జితేందర్ కుమార్ కు రావాల్సిన వేత్తనం ఇప్పించారు. సెక్యూరిటీ గార్డ్ జితేందర్ కుమార్ మాట్లాడుతూ నాకు న్యాయం చేసిన కార్మిక నాయకుడు రవి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.





# ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయ నూతన కమిటీ ప్రమాణ స్వీకారం చైర్మన్గా రమేష్ నేత

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** ఆర్కేపురం ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం నూతన కమిటీ ప్రమాణ స్వీకారం ఆలయ ప్రాంగణంలో జరిగింది. కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం నియోజకవర్గ ఇంచార్జ్ కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ దయానంద్ గుప్తా, టిపిసిసి సభ్యులు దేప భాస్కర్ రెడ్డి సమక్షంలో ఆలయ కమిటీ నూతన చైర్మన్ గా తలాటి రమేష్ నేత, ధర్మకర్తలుగా సుజాత ప్రమాణస్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఆలయం చైర్మన్ రమేష్ నేత మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఆలయం చైర్మన్ గా అవకాశం కల్పించిన నియోజకవర్గం ఇంచార్జ్ కిచ్చన్నగారి లక్ష్మారెడ్డికి, టీపీసీసీ సభ్యులు దేపా భాస్కర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ధర్మకర్తల సహకారంతో దాతల నుండి పెద్ద ఎత్తున నిధులు తీసుకొచ్చి ఆలయాన్ని అభివృద్ధి చేస్తానని అయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు పున్నా గణేష్ నేత, రాష్ట్ర యువజన నాయకులు చిలుక ఉపేందర్ రెడ్డి, గడ్డిఅన్నారం మార్కెట్ కమిటీ డైరెక్టర్ బండి మధుసూదన్ రావు, దన్ రాజ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# బడిబాట లో విద్యార్థుల సంఖ్య పెంచడమే లక్ష్యం

- జి హెచ్ ఎం శ్రీనివాసరావు

**క్రైమ్ మిర్రర్, నాంపల్లి:** నాంపల్లి మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ముష్టిపల్లి లో శనివారం టీచర్స్ విత్ కాంప్లెక్స్ హెడ్మాస్టర్ ప్రత్యేక సమావేశం కాంప్లెక్స్ గెజిటెడ్ హెడ్మాస్టర్ మునగాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వచ్చే విద్యా సంవత్సరం జూన్ మొదటి వారంలో ప్రారంభ మవుతున్నందున బడి బాట కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించి ప్రభుత్వం ఆదేశించినట్లు పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ప్రభుత్వం విద్యార్థులు కల్పిస్తున్న వసతుల గురించి ప్రభుత్వ పాఠశాల బోధన గురించి గ్రామాలలో విద్యార్థుల తల్లి దండ్రులకు ప్రజలకు వివరించి వచ్చే విద్యా సంవత్సరం ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య లభిస్తుందని ప్రతి విద్యార్థి తల్లిదండ్రులకు భరోసా కల్పించాలని కోరారు. వచ్చే విద్యా సంవత్సరం లో చేపట్టాల్సిన ప్రణాళికల గురించి ముందస్తుగానే ప్రత్యేక సమావేశం కాంప్లెక్స్ స్థాయిలో ఏర్పాటు చేయటం రాష్ట్రంలో ఇదే మొదటిసారి కావడం విశేషం. ఈ కార్యక్రమంలో ఎల్ ఎఫ్ ఎల్ హెడ్మాస్టర్ శ్రీధర్ రెడ్డి, సతీష్ రెడ్డి, ఉన్నత పాఠశాల ముష్టి పల్లి హైస్కూల్ ఉపాధ్యాయులు, కాంప్లెక్స్ పరిధిలోని ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.





## చింతుల్లలో ఘనంగా జ్యోతిరావు పూలే జయంతి ఉత్సవాలు

**యాచారం, (క్రైమ్ మిర్రర్):** చింతుల్లలోడాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యూత్ డివైఎఫ్ఐ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఘనంగా జ్యోతిరావు పూలే 198వ జయంతి ఉత్సవాలు నిర్వహించారు. డివైఎఫ్ఐ అధ్యక్షులు మస్కు రూపేందర్ అధ్యక్షతన నిర్వహించగా ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి అంబేద్కర్ యువజన సంఘం ట్రెజరీ నాగని గోపాల్ మాట్లాడారు. మహాత్మ జ్యోతిరావు పూలే 1827 ఏప్రిల్ 11న మహారాష్ట్రలో జన్మించారని చిన్నతనం నుంచి అస్పృశ్యతకు గురవుతూ ఎన్నో ఇబ్బందులు పడుతూ ఆయన చదువుకున్నారనీ అన్నారు. ఆయన వివాహ అనంతరం అతని భార్య అయిన సావిత్రిబాయి పూలే కూడా చదువు నేర్పించి వారిద్దరూ బడుగు బలహీన వర్గాల కోసం ముఖ్యంగా మహిళల కోసం వాళ్లు ప్రత్యేకంగా భారతదేశంలోనే మొట్టమొదటిసారిగా మహిళలకు స్కూలు స్థాపించడం జరిగింది అని కొనియాడారు. కార్యక్రమంలో కుమార్ రవికుమార్, నరసింహ, జంగయ్య, నరసింహ, భూషణ్ భగత్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## నిరుపేదలకు సన్నబియ్యం ఒక వరం

**- చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య**

**చేవెళ్ల (క్రైమ్ మిర్రర్):** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిరుపేద కుటుంబాలకు అందిస్తోన్న సన్నబియ్యం పంపిణీ కార్యక్రమం ఒక వరం లాంటిదని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సన్న బియ్యం పథకంలో భాగంగా చేవెళ్ల మున్సిపాలిటీ కేంద్రంలో కందాడ మాణిక్యం ఇంటిలో వారి కుటుంబ సభ్యులతో కలిసి స్థానిక ఎమ్మెల్యే యాదయ్య పంక్తి భోజనం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... నిరుపేదల కడుపు నింపడంతో పాటు వారి కళ్ళల్లో వెలుగు నింపాలన సంకల్పంతోనే ప్రభుత్వం ఉచితంగా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమానికి అంకులర్పన చుట్టిందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సన్నబియ్యం అందజేస్తామన్నారు. ప్రజలు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల ఆర్డిఓ చంద్రకళ, చేవెళ్ల పిఎసిఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి, డిసిసి ఉపాధ్యక్షుడు ఆగిరెడ్డి, చేవెళ్ల మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్య గౌడ్, ముడిమ్యాల పిఎసిఎస్ చైర్మన్ గోనె ప్రతాప్ రెడ్డి, మర్పల్లి కృష్ణారెడ్డి, మాజీ ఎంపిటిసి గుండాల రాములు, మండల అధ్యక్షుడు వీరేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రాములు, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ జూకన్న గారి లక్ష్మారెడ్డి, చేవెళ్ల మాజీ ఉపసర్పంచ్ గంగి యాదయ్య, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కార్తీక్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల మాజీ అధ్యక్షుడు మద్దెల శ్రీనివాస్, మిర్జగూడ మాజీ సర్పంచ్ భీమయ్య, యూత్ కాంగ్రెస్ నాయకులు సుశాంత్, తదితరులు పాల్గొన్నారు.



## మహిళల ఆరోగ్య సంరక్షణలో రోబోటిక్ సాంకేతికత కీలక పాత్ర

**-ఇరవై విజయవంతమైన శస్త్రచికిత్సలు నిర్వహించిన డాక్టర్ మంజుల అనగాని**



**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** మహిళల ఆరోగ్య సంరక్షణలో అత్యాధునిక రోబోటిక్ సాంకేతికత కీలక పాత్ర పోషిస్తోంది. భారత దేశానికి గర్వకారణంగా, పద్మశ్రీ అవార్డు పొందిన డాక్టర్ మంజుల అనగాని, క్లినికల్ డైరెక్టర్, రోబోటిక్ గైనకాలజిస్ట్, హెడ్ ఆఫ్ డిపార్ట్‌మెంట్, కేర్ వత్సల్య, బంజారాహిల్స్ కేర్ హాస్పిటల్స్ లోని ఉమెన్ అండ్ చైల్డ్ ఇన్స్టిట్యూట్ లో హ్యూగో ఆర్ఏఎస్ సిస్టమ్ ఉపయోగించి ఇరవై విజయవంతమైన శస్త్రచికిత్సలు చేశారు. ఇది మహిళల ఆరోగ్య సంరక్షణ శస్త్రచికిత్సలో ఒక పెద్ద మార్పు. గతంలో సంప్రదాయ పద్ధతులతో జరిగే ఆపరేషన్లు ఇప్పుడు రోబోటిక్ సాంకేతికతతో ఎక్కువ ఖచ్చితత, భద్రత, తక్కువ సమస్యలతో జరుగుతున్నాయి. ఈ విధానం ముఖ్యంగా తీవ్రమైన ఎండోమెట్రియోసిస్, ఫైబ్రాయిడ్స్ మరియు కాన్సర్ వంటి క్లిష్ట పరిస్థితుల్లో చాలా ఉపయోగకరంగా ఉంది. హ్యూగో ఆర్ఏఎస్ సిస్టమ్ ద్వారా శస్త్రచికిత్సలు అధిక స్పష్టతతో, తక్కువ రక్త నష్టంతో, రోగికి తక్కువ నొప్పి కలిగే విధంగా చేయవచ్చు. డాక్టర్ మంజుల అనగాని మాట్లాడుతూ స్త్రీరోగ శస్త్రచికిత్స భవిష్యత్తు సాంకేతికత ఆధారంగా ఉంటుంది. మెడ్ట్రానిక్ కంపెనీ తయారు చేసిన హ్యూగో ఆర్ఏఎస్ సిస్టమ్ సహాయంతో సంక్లిష్ట శస్త్రచికిత్సలు సులభంగా, ఖచ్చితంగా చేయడం సాధ్యమవుతోంది. ఇది రోగులకు తక్కువ నొప్పి, వేగంగా కోలుకునే అవకాశం కల్పిస్తుంది. ఇది ఆధునిక వైద్యానికి సూచించే దిశ అన్నారు. కేర్ హాస్పిటల్స్, బంజారాహిల్స్ జోన్ సీఓఓ బిజు నాయర్, మాట్లాడుతూ రోబోటిక్ శస్త్రచికిత్సలను వినియోగించడం మేము తీసుకుంటున్న ఆధునిక దిశలో ఉన్న ప్రగతి. డాక్టర్ అనగాని లాంటి నిపుణుల నేతృత్వంలో మేము రోగ ఫలితాలను మెరుగుపరుస్తూ శస్త్రచికిత్స రంగ భవిష్యత్తును మారుస్తున్నాం అన్నారు. డాక్టర్ అనగాని చేసిన ఈ వినూత్న ప్రయత్నం భారత వైద్య సాంకేతికతను ముందుకు తీసుకెళ్తోంది. రాబోయే రోజుల్లో రోబోటిక్ శస్త్రచికిత్స మరింత విస్తరించనుంది. ఈ మార్పులో కేర్ హాస్పిటల్స్, బంజారాహిల్స్ ముందుంటూ, దేశాన్ని ప్రపంచ వైద్య రంగంలో గర్వించదగిన స్థాయికి తీసుకెళ్తోందన్నారు.

## జై శ్రీ రామ్ అనే వినాదాలతో మారు మ్రోగిన మొయినాబాద్

**హనుమాన్ జయంతి సందర్భంగా భారీ ర్యాలీ పాల్గొన్న హిందూ బంధుమిత్రులు**

**ర్యాలీలో పాల్గొన్న ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త శ్రీశ్రీశ్రీ ఆదిత్య పరాశ్రీ స్వామి**

**చిలుకూరు బాలాజీ దేవాలయం ప్రధాన అర్చకులు సిఎస్ రంగరాజన్**

**ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మొయినాబాద్ పోలీస్ శాఖ భారీ బందోబస్తు**



**మొయినాబాద్ (క్రైమ్ మిర్రర్):** మొయినాబాద్ మున్సిపాలిటీ కేంద్రం లోని చిలుకూరు బాలాజీ ఆలయం నుండి మొయినాబాద్ హనుమాన్ టెంపుల్ వరకు ర్యాలీని శనివారం బజరంగ్ దళ్, విశ్వహిందూ పరిషత్ ధార్మిక సంస్థల ఆధ్వర్యంలో హనుమాన్ విగ్రహాన్ని అలంకరించి. బజరంగ్ దళ్ , విశ్వహిందూ పరిషత్, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని రామ్ రామ్ జై శ్రీరామ్ అంటూ నినాదాలు చేస్తూ ర్యాలీగా ముందుకు వెళ్లారు. ముందుగా చిలుకూరు బాలాజీ ఆలయం వద్ద ఏర్పాటు చేసిన హనుమాన్ ర్యాలీని చిలుకూరు బాలాజీ దేవాలయం ప్రధాన అర్చకులు సి.ఎస్ రంగరాజన్ ప్రత్యేక పూజలు నిర్వహించి ర్యాలీని ప్రారంభించారు. అనంతరం బజరంగ్దళ్ విశ్వహిందూ పరిషత్ ధార్మిక సంస్థల ఆధ్వర్యంలో యువకులు ప్రత్యేకంగా కాషాయ తలపాగ ధరించి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. నృత్యాలు చేస్తూ ర్యాలీని మొయినాబాద్ మున్సిపాలిటీ లోని హనుమాన్ దేవాలయం వరకు కొనసాగించారు. అక్కడ వేద బ్రాహ్మణులు ఏర్పాటుచేసిన హనుమాన్ చాలీసాను చదివి వినిపించారు. అనంతరం బజరంగ్ దళ్ కార్యకర్తలు పెద్ద ఎత్తున టపాసులు పేలుస్తూ నృత్యాలు చేస్తూ ఈ ర్యాలీని కొనసాగించారు. ఈ ర్యాలీలో ఆధ్యాత్మిక వేత్త శ్రీశ్రీశ్రీ ఆదిత్య పరాశ్రీ స్వామి, చిలుకూరు బాలాజీ దేవాలయం ప్రధాన అర్చకులు సిఎస్ రంగరాజన్, బజరంగ్దళ్, విశ్వహిందూ పరిషత్, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. మొయినాబాద్ సర్కిల్ ఇన్స్పెక్టర్ పవన్ కుమార్ రెడ్డి, ఆధ్వర్యంలో గట్టి పోలీసు బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హిందూ బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

